**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ :31.12.2021.**

# విజయవాడ నగర పోలీస్ 2021 సం॥ వార్షిక నేర సమీక్ష

1. **రిపోర్టెడ్ కేసులు:**

2021వ సంవత్సరంలో నమోదైన కేసుల సంఖ్య-**6,887.**
2020వ సం॥తో పోలిస్తే **1301** ఎక్కువ కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**23.29.**
2019వ సం॥తో పోలిస్తే **535** ఎక్కువ కేసులు నమోదు కావడం పెరిగింది. పెరుగుదల శాతం-**8.42.**

2. **ప్రోపర్టీ కేసులు:**

2021వ సంవత్సరంలో నమోదైన ప్రోపర్టీ కేసుల సంఖ్య-**1,358.**
2020వ సం॥లో **1,103** కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**18.77**
2019వ సం॥లో **1,348** కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**0.73.**
2021వ సం॥లో చోరీ కేసులలో, **61.65** శాతం కేసులలో నేరస్థులను పట్టుకోవడం జరిగింది.
2021వ సం॥లో చోరీ చేయబడిన ఆస్థి విలువ **రూ.12,88,96,886/-లు** స్వాధీనపర్చుకున్న ఆస్థి విలువ రూ.**9,56,37,009./-** స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ శాతం-**74.20.**

3. **Bodily Offence:**

2021వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య-**486**
2020వ సం॥తో పోలిస్తే **388** కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**20.16**
2019వ సం॥తో పోలిస్తే **629** కేసులు నమోదు కావడం జరిగింది. తగ్గుదల శాతం-**22.73.**

⇨ 2021వ సం॥లో **29** హత్య కేసులు నమోదు కాగా, వాటిలో **28** కేసులలో నిందితులను అరెస్ట్, **20** కేసులలో కోర్టు నందు ఛార్జిషీటు నమోదు చేయడం జరిగింది.

4. **మహిళలపై జరిగిన నేరాలు(Offence Against Women):**

2021వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య-**1,384**
2020వ సం॥తో పోలిస్తే **831** కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**39.95**
2019వ సం॥తో పోలిస్తే **944** కేసులు నమోదు కావడం జరిగింది. పెరుగుదల శాతం-**31.79.**

5. **దిశా పోలీస్ స్టేషన్ :**

మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా సాధికారత మరియు వారి యొక్క భద్రతను పెంచే దిశ కార్యక్రమాన్ని విజయవాడ నగర పోలీసులు విజయవాడ నగర నలుమూలల మహిళల యందు అవగాహన పెరిగే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

⇨ అతివలకు సంబందించిన కేసులను నమోదు చేయుట మరియు దర్యాప్తు చేయుటకు దిశా పోలీస్ స్టేషన్‌ను ది.08.03.2020 న ప్రారంబించడం జరిగినది. సదరు దిశ పోలీస్ స్టేషన్ ద్వారా ఇప్పటి వరకు **512** క్రిమినల్ కేసులను నమొదుచేసి వాటిని వేగవంతంగా దర్యాప్తు చేసి సదరు బాధిత మహిలలకు సత్వర న్యాయం మరియు భద్రత కల్గించడం జరిగింది.

⇨ మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కొరకు ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను విజయవాడ నగర పోలీసులు నగరంలోని మహిళలకు దిశా యాప్ వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించి వారి ద్వారా **5,98,207** డౌన్‌లోడ్స్ చేయించడం జరిగింది.

⇨ సదరు దిశా ఎస్.ఓ.ఎస్ యాప్ ద్వారా **542** వచ్చిన కాల్స్‌ను త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. అలాగే **91** ఫిర్యాదులను ఎఫ్.ఐ.ఆర్‌లు గా నమోదు చేయడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో....)**

6. **<u>రోడ్డు ప్రమాద కేసులు:</u>**

ఎ) 2019వ సం॥లో జరిగిన ప్రమాదాలు**-1,371,** మృతులు **360.**

బి) 2020వ సం॥లో జరిగిన ప్రమాదాలు**-992,** మృతులు **276.**

సి) 2021వ సం॥లో జరిగిన ప్రమాదాలు**-1,121,** మృతులు **277.**

**<u>ప్రమాదాల తగ్గుదల:</u>**

ఎ) 2019వ సం॥తో పోలిస్తే 2021లో **250** కేసులు తగ్గినవి, తగ్గుదల శాతం**-18.23.**

బి) 2020వ సం॥తో పోలిస్తే 2021లో **129** కేసులు పెరిగినవి, పెరుగుదల శాతం**-13.00.**

7. **<u>సైబర్ క్రైమ్ కేసులు:</u>**

2021వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య**-126**

2020వ సం॥లో **166** కేసులు నమోదు కావడం జరిగింది. తగ్గుదల శాతం**-31.74**.

2019వ సం॥లో **226** కేసులు నమోదు కావడం జరిగింది. తగ్గుదల శాతం**-79.36.**

2021 సం॥లో పోగొట్టుకున్న ఆస్థి విలువ **రూ.5,13,98,480/-** స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ **రూ.2,20,62,771/-** స్వాధీన పర్చుకున్న ఆస్థి విలువ శాతం**-42.92.**

8. **<u>లాక్‌డౌన్ కేసులు:</u>**

- ⇨ నమోదు చేసిన కేసులు**-3,506**
- ⇨ కోర్టులో పరిష్కరించిన కేసులు**-3,080**
- ⇨ కోర్టులో విచారణలో ఉన్న కేసులు**-73**
- ⇨ దర్యాప్తులోని కేసులు**-353**

9. **<u>ఎస్.సి. మరియు ఎస్.టి. కేసులు:</u>**

2021వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య**-66** కాగా, నేర పరిశోదనలో సాక్షుల విచారణ త్వరితగతిని **60** రోజులలోగా పరిశోదన పూర్తి చేయుట, కోర్టు యందు చార్జ్ షీట్ దాఖలు చేయించడం జరిగింది. ఎస్సి/ఎస్టి కేసులు **66** నమోదు అవ్వగా వాటిల్లో **47** కేసులలో దర్యప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగింది. **47** కేసులలో ఇప్పటివరకు **27** కేసులకు చార్జ్‌షీట్‌లను సకాలంలో వేయడం జరిగింది.

10. **<u>కోర్టు మానిటరింగ్ సిస్టం:</u>**

- ⇨ విజయవాడ సిటీ పోలీసు నందు కోర్టు మానినటరింగ్ సిస్టంను 2004వ సం॥లో ప్రారంభించడం జరిగింది. ఈ తరహా వ్యవస్థను ప్రారంభించడం భారతదేశంలో ఇదే మొట్టమొదటి వ్యవస్థ.

- ⇨ ఈ వ్యవస్థను ప్రారంభంచిన తరువాత కోర్టు వ్యవహారాలలో కేసుల విచారణ విషయంలో పోలీసు వారి పని సామర్థ్యంలో గణనీయమైన పురోగతి కల్పించి, నేర నిరూపణ శాతం బాగా పెరిగింది.

- ⇨ ఈ వ్యవస్థను ప్రారంభించిన తరువాత కోర్టు వ్యవహారాలను వినియోగించే పోలీసు సిబ్బంది తగ్గింది

11. **<u>విచారణలో ఉన్న కేసులు(పెండింగ్ ట్రయల్):</u>**

ఎ) 2019వ సం॥లో **7,935** కేసులు

బి) 2020వ సం॥లో **8,886** కేసులు

సి) 2021వ సం॥లో **9,782** కేసులు

**(మిగతాది తరువాత పేజీలో....)**

12. **<u>నేర నిరూపణ శాతం (కన్విక్షన్):</u>**

ఎ) 2019వ సం॥లో నేరనిరూపణ శాతం**-30.85.**

బి) 2020వ సం॥లో నేరనిరూపణ శాతం**-26.05.**

సి) 2021వ సం॥లో నేరనిరూపణ శాతం**-63.82.**

13. **<u>పెట్టీ కేసుల వివరాలు:</u>**

ఎ) 2019వ సం॥లో **16,718** పెట్టీ కేసులు పట్టుకుని **రూ.30,12,610/-లను** సీజ్ చేయటం జరిగింది.

బి) 2020వ సం॥లో **15,382** పెట్టీ కేసులు పట్టుకుని **రూ.24,75,291/-లను** సీజ్ చేయటం జరిగింది.

సి) 2021వ సం॥లో **26,765** పెట్టీ కేసులు పట్టుకుని **రూ.24,75,797/-లను** సీజ్ చేయటం జరిగింది.

14. **<u>ఎమ్.వి. యాక్ట్ కేసులు:</u>**

2021వ సం॥లో **7,17,581** కేసులు నమోదు చేసి **రూ.13,27,40,365/-లు** జరిమానా వసూలు చేయడం జరిగింది.

15. **<u>గంజాయి కేసులు:</u>**

2021వ సం॥లో **145** కేసులు పట్టుకుని **1521.72** కేజీల గంజాయిని, **36** వాహనాలను, **66** సెల్‌ఫోన్‌లను సీజ్ చేసి, **308** మందిని అరెస్టు చేయడం జరిగింది. సీజ్ చేసిన గంజాయి విలువ **రూ.1,52,17,200/-** ముద్దాయిలపై ఎన్.డి.పి.ఎస్. కేసులు నమోదు చేయడం జరిగింది.

16. **<u>గుట్కా కేసులు:</u>**

2021వ సం॥లో **139** కేసులు నమోదు చేసి, **236** మందిని అరెస్టు చేసి, **రూ.5,55,500/-లు** నగదును స్వాధీనం చేసుకుని, **13** వాహనాలను, **18** సెల్‌ఫోన్‌లను సిజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన గుట్కా, ఖైని, జర్ధాల విలువ **రూ.3,05,19,250/-**

17. **<u>లిక్కరు కేసులు:</u>**

2021వ సం॥లో **264** కేసులు పట్టుకుని, **360** మందిని అరెస్టు చేయడం జరిగింది. వారి నుంచి **17,731** లిక్కర్ బాటిల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. సీజ్ చేసిన వాటి విలువ **రూ.74,44,048/-**

18. **<u>రౌడీ షీట్స్ - నగర బహిష్కరణలు:</u>**

⇨ 2021వ సం॥లో నగర బహిష్కరణ చేయబడిన రౌడీ షీటర్లు**-13**

⇨ 2021వ సం॥లో కొత్తగా రౌడీ షీట్లు తెరువ బడిన వారు**-40**

⇨ 2021వ సం॥లో కొత్తగా డి.సి. షీట్లు తెరువ బడిన వారు**-01**

⇨ 2021వ సం॥లో కొత్తగా కె.డి. షీట్లు తెరవ బడిన వారు**-01**

⇨ 2021వ సం॥లో కొత్తగా సస్పెక్ట్ షీట్లు తెరవ బడిన వారు**-238**

19. **<u>సెక్యూరిటీ కేసులు:</u>**

⇨ 2021వ సం॥లో సెక్షన్ 107, 109 మరియు 110 ఆఫ్ సి.ఆర్.పి.సి.లకు సంబంధించి మొత్తం **1,318** కేసులు నమోదు చేసి **3,978** మందిన అరెస్టు చేయడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో....)**

20. **ఛేదించిన ముఖ్యమైన కేసులు:**

**1)** క్రైమ్ నెం.665/2020 సెక్షన్ 379 ఐ.పి.ఎసి. ఆఫ్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరిగిన వెండి సింహాల చోరీ కేసు నందు నిందితుడిని అరెస్ట్ చేసి, **10.095 కేజీల వెండి స్వాధీనం** చేసుకోవడం జరిగింది.

**2)** క్రైమ్ నెంలు.20/2020, 504/2020, 505/2020, 506/2020 సెక్షన్ 302, 380 ఐ.పి.సి ఆఫ్ పెనమలూరు పోలీస్ స్టేషన్ మరియు క్రైమ్ నెంలు.1113/2020 సెక్షన్ 302, 380, 349 ఐ.పి.సి ఆఫ్ కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో హత్య మరియు దోపిడికి పాల్పడిన కేసులలో **4** నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి **320 గ్రాముల బంగారంను** రికవరీ చేయటం జరిగింది.

**3)** క్రైమ్ నెంలు.452/2021, 114/2021 సెక్షన్ 302, 380 ఐ.పి.ఎసి. ఆఫ్ నున్న పోలీస్ స్టేషన్ మరియు క్రైమ్ నెం.138/2021 సెక్షన్ 394 ఐ.పి.సి. ఆఫ్ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ నందు హత్య మరియు దోపిడీ కేసులు నమోదు కాగా **2** నిందితులను అరెస్టు చేసి **రూ.2 లక్షల విలువ గల 80 గ్రాముల బంగారాన్ని** రికవరీ చేయటం జరిగింది.

**4)** క్రైమ్ నెం.520/2021 సెక్షన్ 457, 380 ఐ.పి.ఎసి.ఆఫ్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన ఈ కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి వివిధ ప్రాంతాలలోని దేవాలయాలలో నేరాలు చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని గుర్తించి **18 కేసులలో రూ.60,09,538/-లు విలువగల బంగారం మరియు వెండి వస్తువులు** రికవరీ చేయటం జరిగింది.

**5)** క్రైమ్ నెం.780/2021 సెక్షన్ 457, 380 ఐ.పి.సి. ఆఫ్ మాచవరం పోలీస్ స్టేషన్‌లో బందరు రోడ్డులోని అట్టిక గోల్డ్ షాపులో జరిగిన నేరంలో, జరిగిన గంట వ్యవదిలోనే నిందితుడిని గుర్తించి అతని వద్ద నుండి చోరీకి పాల్పడిన **42 గ్రాముల బంగారం, 1 కేజీ వెండి మరియు రూ.60,00,000/-**ల నగదు రికవరీ చేయటం జరిగింది.

**6)** క్రైమ్ నెం.825/2021 సెక్షన్ 395 ఐ.పి.సి. ఆఫ్ టూటౌన్ పోలీస్ స్టేషన్, క్రైమ్ నెం.1111/2021 సెక్షన్ 395 ఐ.పి.సి. ఆఫ్ పెనమలూరు పోలీస్ స్టేషన్, క్రైమ్ నెం.888/2021 సెక్షన్ 457, 380 రెడ్ విత్ 511 ఐ.పి.సి. ఆఫ్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో విజయవాడ నగర ప్రజలను బయభ్రాంతులకు గురి చేసిన చెడ్డీ గ్యాంగ్ ముఠాసభ్యులలోను విజయవాడ నగర పోలీస్ కమీషర్ గారి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుజరాత్ రాష్ట్రంలో **3** నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి వారి వద్ద నుండి **32 గ్రాముల బంగారం, 2.5 కేజీల వెండి మరియు రూ.20,000/-**లు నగదును రికవరీ చేయటం జరిగింది.

**7)** క్రైమ్ నెం.521/2021 సెక్షన్ 406, 420 ఐ.పి.సి. ఆఫ్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులో నిందితుడు నమ్మకంగా ఉండి యజమానికి చెందిన నగదును **రూ.1,64,50,000/-**లు నగదు **6** నిందితులు పథకం ప్రకారం దొంగిలించడం జరిగింది. సదరు కేసులో సాంకేతకతను ఉపయోగించి నిందితులను గుర్తించి వారి వద్ద నుండి **రూ.1,33,00,000/-**లు నగదు రికవరీ చేయటం జరిగింది.

21. **ముఖ్యమైన శిక్ష విధింపబడిన కేసులు:**

**1)** క్రైమ్ నెం.297/2019 సెక్షన్ 302, 498(ఎ) ఐ.పి.సి. సెక్షన్ 4 ఆఫ్ డి.పి. యాక్ట్ ఆఫ్ కృష్ణలంక పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన బత్తుల నంబియార్(35)కు కోర్టు వారు **ఉరి శిక్ష విధించారు.**

**(మిగతాది తరువాత పేజీలో....)**

**2)** క్రైమ్ నెం.291/2015 సెక్షన్ 376(2)(ఐ) అండ్ 450 ఆఫ్ ఐ.పి.సి. ఆఫ్ భవానీపురం పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన తలకొప్పుల రాజు(39)కు కోర్టు వారు **10 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

**3)** క్రైమ్ నెం.364/2016 సెక్షన్ 376(2), 417, 420 ఐ.పి.సి. ఆఫ్ నున్న పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన దేవరకొండ సాంబశివరావు(32)కు కోర్టు వారు **7 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

**4)** క్రైమ్ నెం.266/2015 సెక్షన్ 304 ఐ.పి.సి. ఆఫ్ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి జగన్నాథం దుర్గాప్రసాద్(39)కు కోర్టు వారు **7 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

**5)** క్రైమ్ నెం.210/2017 సెక్షన్ 120(బి) 395, 397, 307, 342 అండ్ 411 ఐ.పి.సి. అండ్ 25, 27 ఆఫ్ ఇండియన్ ఆర్మ్స్ యాక్ట్ 1959 ఆఫ్ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన సంతోష్ రత్నసింగ్ ఠాకూర్(36)కు కోర్టు వారు **5 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

**6)** క్రైమ్ నెం.355/2018 సెక్షన్ 307 ఐ.పి.సి. ఆఫ్ భవానీపురం పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన కాటూరి గణపతి(27)కు కోర్టు వారు **5 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

**7)** క్రైమ్ నెం.233/2015 సెక్షన్ 306, 498(ఎ) ఐ.పి.సి. ఆఫ్ భవానీపురం పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయిలు అయిన 1) నక్కా శినారాయణ(28), 2) నక్కా జయమ్మ(50), 3) నక్కా జమలయ్య(56)లకు కోర్టు వారు **3 సం॥ కఠిన కారాగార జైలు శిక్ష** విధించారు.

పై కేసులలో పోలీసు వారు అవిశ్రాంతి ప్రయత్నాలు వలన, సాక్షులను విచారించడం వలన నిందితులకు శిక్షలు పడేలా చేయడం జరిగింది. దీని ద్వారా ఇటువంటి నేరస్థులకు తీవ్ర హెచ్చరికలను పంపటం జరిగింది.

22. **<u>ఉత్తమ నేర చేధనకు ఏ.బి.సి.డి అవార్డులు :-</u>** మన రాష్ట్రంలో నేర పరిశోధనలో విశేష ప్రతిభ కనపరిచి జఠిలమైన సంచనాత్మకమైన కేసులను చేధించడంలో అత్యంత విశేష ప్రతిభను కనపరిచిన పరిశోధన అధికార్లకు మన రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పోలీసు శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్., వారి చేతులమీదుగా ప్రధానం చేయబడే **<u>ఏ.బి.సి.డి (AWARD FOR BEST IN CRIME DETECTION) అవార్డుల</u>** విషయంలో విజయవాడ పోలీసువారు మునుపెన్నడూ లేనివిధంగా విజయకేతనం ఎగురవేశారు. అవార్డులు ప్రధానం చేయు మూడు క్వార్టర్స్ యందు రాష్ట్రంలో ఉన్న వివిధ పోలీసు జిల్లా మరియు అర్బన్ విభాగాలు కలిసి 12 అవార్డులు పొందగా ఒక విజయవాడ నగర పోలీసు వారు మాత్రము 3 అవార్డులు దక్కించుకోవడం జరిగింది.

**1)** పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో చేధించిన **5** వృద్ధులపై దోపిడి మరియు హత్య కేసులలో **ప్రధమశ్రేణి అవార్డు**

**2)** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేధించిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల వెండి సింహముల చోరీ కేసులో **ప్రధమశ్రేణి అవార్డు.**

**3)** నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో చేధించిన ఒంటరి మహిళ యొక్క దోపిడి మరియు హత్యకేసులో **ప్రోత్సాహక అవార్డును** దక్కించుకొనుటను బట్టి విజయవాడ పోలీసు అధికారుల మరియు సిబ్బంది యొక్క ఘనతను చెప్పకనే చెప్పుచున్నది.

**(మిగతాది తరువాత పేజీలో....)**

23. **విజిబుల్ పోలీసింగ్:**

➪ విజిబుల్ పోలీసింగ్‌లో శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ విభాగాలకు సంబంధించిన పోలీసు వారు పాల్గొనుట జరుగుచున్నది.

➪ ప్రతి రోజు ఉదయం, సాయింత్రం నందు వాహన తనిఖీలు చేయుట జరుగుచున్నది.

➪ ఫుట్ పెట్రోలింగ్‌ను తరచుగా చేస్తూ, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడటం జరుగుచున్నది.

➪ చేరువ వాహనాలను ఉపయోగించి ముఖ్యమైన జంక్షన్స్ వద్ద రద్దీ సమయాలలో సైబర్ నేరాలకు సంబంధించి, దొంగతనాలను సంబంధించి, ఇంకా ట్రాఫిక్‌కు సంబంధించి వీడియోలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుచున్నది.

➪ ఇంటర్ సెప్టార్ వాహనాలను ముఖ్యమైన జంక్షన్స్ వద్ద చాలినంత సిబ్బందితో ఏర్పాటుచేయటం జరిగింది.

24. **కమ్యూనిటీ పోలీసింగ్:**

**ఎ) మహిళామిత్ర:**

➪ ఈ మహిళామిత్రలో మొత్తం-199 మంది ఆడవారు సభ్యులుగా ఉన్నారు. అందులో 21 మంది పోలీసువారు, మిగతా 178 మంది పబ్లిక్.

➪ విజయవాడలోని అన్ని పోలీసు స్టేషన్ల్ పరిధిలో మొత్తం-262 మహిళా మిత్ర మీటింగ్‌లు జరిగినవి(25.06.2021 నుడి 25.12.2021 వరకు)

➪ సభ్యులకు ఫోక్సో చట్టం, నిర్భయ చట్టం, బాల్యవివాహ చట్టం, బాల కార్మికుల చట్టం, మహిళాలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, వరకట్న వేధింపులు మొదలగు వాటి గురించ వివరించడం జరిగింది.

**బి) ఆపరేషన్ ముస్కాన్:**

➪ 2021వ సం॥లో మూడు దఫాలుగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందిలో మొత్తం-125 మంది బాలలను రెస్క్యూ చేయడం జరిగింది. అందులో 114 మంది బాలురు, 11 మంది బాలికలు ఉన్నారు. అందరిని సి.డబ్ల్యు.సి. ద్వారా వారి తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది.

**సి) సైబర్ మిత్ర:**

➪ ఇంటర్‌నెట్ ఆధారిత కార్యక్రమాలలో మహిళలకు భద్రత కల్పించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

➪ 36 కాలేజీలలో 1,590 మంది సైబర్ వారియర్స్ ఉన్నారు. 51 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. జరిగింది.

➪ విద్యార్థులకు సైబర్ క్రైమ్ విషయంలో అవగాహన కల్పించడంకోసం వివిధ కాలేజీలలో మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.

25. **మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమం:**

➪ 2021వ సం॥లో ది.08.10.2021 నుండి ది.11.11.2021 వరకు విజయవాడలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా పోలీస కమీషనర్ గారి ఆధ్వర్యంలో సిటీ టాస్క్‌ఫోర్స్ వారు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

➪ విజయవాడలోని వివిధ కళశాలకు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.

➪ 32 ర్యాలీలను, 73 అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అన్ని అవగాహనా కార్యక్రమాలలోను సైకాలజిస్టుల, సైకాయాట్రిస్టులను, వైద్యులను ఆహ్వానించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలను ఇప్పించడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో....)**

26. **కోవిడ్-19 పోలీసు సంక్షేమ కార్యక్రమాలు:**

- ➪ కోవిడ్-19 వెల్‌ఫేర్ డెస్క్ ఏర్పాటు చేసి, పోలీసు సిబ్బంది ఆరోగ్యం, వారి కుటుంబ సంభ్యుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది.
- ➪ తగు విధంగా సిబ్బందితో కూడిన అంబులెన్స్‌ను 24 గంటలూ అందు బాటులో ఉంచడం జరిగింది.
- ➪ రూ. 49,02,354/-ల విలువ కలిగిన కోవిడ్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగించే వస్తువులను సేకరించి సిబ్బంది అందరికి సరఫరా చేయడం జరిగింది. ఉదా: శానిటైజర్ బాటిల్స్, మాస్క్‌లు, గ్లౌజులు మొదలగున్నవి.
- ➪ కోవిడ్ పాజిటివ్ వచ్చిన 385 మంది పోలీసు సిబ్బందికి వారి కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు మొదలగున్నవి రూ. 14,64,000/-లకు కొనుగోలు చేసి అందించడం జరిగింది.
- ➪ కోవిడ్-19 పాజిటివ్ వచ్చిన పోలీసు సిబ్బందికి టెలి కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, నిష్ణాతులైన వైద్య సిబ్బందితో ఎప్పటికప్పుడు తగు సూచనలను ఇప్పిస్తూ సిబ్బంది ఆత్మస్థైర్యం పెంపొందేలా ఏర్పాటు చేయడం జరిగింది.
- ➪ సుమారు 5,000 కోవిడ్ టెస్ట్‌లు (ఆర్.టి.పి.సి.ఆర్/ఆర్.ఎ.పి.ఐ.డి)చేయించడం జరిగింది.
- ➪ ఇప్పటి వరకు 957 మంది పోలీసు వారికి కోవిడ్ పాజిటివ్‌కు గురి అయినారు. అందలో 10 మంది చనిపోయారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటూ వివిధ సందర్భాలు మరియు కేసులకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ, నిందితులపై తగు విధమైన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం అందించే దిశగా కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి, అధికారులకు అందుకు తోడ్పాటు ఇస్తున్న ప్రజలకు, వివిధ విభాగాల అధికారులకు, పత్రికా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అదే విధమైన తోడ్పాటును అందిస్తారని ఆశిస్తున్నాను.

**నూతన సంవత్సర శుభాకాంక్షలతో ....**

**పోలీస్ కమీషనర్**
**విజయవాడ సిటీ.**